# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 41 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 11-5 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.






## ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

- తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత
- కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి
- సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు

**ములుగు, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ - పాకిస్థాన్ వార్

-మిగతా 2 లో



27న కేరళను తాకనున్న

## రుతుపవనాలు


ఈ యేడాది ముందుగానే రుతు పవనాలు: ఐఎండి

**న్యూఢిల్లీ, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నైరుతి రుతుపవనాలు ఈసారి మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఐఎండీ శనివారం తెలిపింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించాక జులై 8 నాటికి భారత్ వ్యాప్తంగా విస్తరిస్తాయి. సాధారణంగా ప్రతి ఏడాది జూన్ 1 లేదా ఆ తర్వాత రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. దీంతో వర్షాకాలం ప్రారంభమైందని భావిస్తాం. అయితే 2009లో నైరుతి రుతుపవనాలు మే 23నే ప్రవేశించాయి. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు అంచనాల కంటే చాలా

-మిగతా 2 లో




## ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే



అందుకు దీటుగా బదులిచ్చేందుకు సిద్ధం

- పాక్‌ను హెచ్చరించిన భారత ప్రభుత్వం
- పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి ఆమోదం
- ప్రధాని సమక్షంలో త్రివిధ దళాల సమావేశంలో నిర్ణయం
- గత రెండు రోజుల పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ
- ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ
- సంధి ప్రేలానలను నమ్మొద్దంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది.

-మిగతా 2 లో



## రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్**
రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే రెండు లేదా మూడు డిగ్రీలు తక్కువ ఉండే అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో పాటు- గంటకు 30 కి.మీ. నుంచి 40 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని సూచించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 కి.మీ. నుంచి 50 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని హెచ్చరించింది.



## పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

- రక్షణ దళాలకు స్థైర్యం కలిగించాలని అమ్మవారికి మొక్కులు
- బషీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు

**హైదరాబాద్, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు.

-మిగతా 2 లో


## అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

- జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం
- 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన
- ప్రారంభ వేడుకలకు దూరంగా ఉన్న సిఎం రేవంత్

**హైదరాబాద్, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు.

-మిగతా 2 లో





## భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర

- అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?
- ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్
- పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది
- ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక

**న్యూఢిల్లీ, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో

-మిగతా 2 లో




## యుద్ధానికి బ్రేక్

కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం

- దెబ్బకు దిమ్మతిరిగిన పాక్
- నడ్డివిరిగి నిలబడలేని దుస్థితి
- ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక
- భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు
- భారత్ దెబ్బకు పాక్ ఎయిర్ బేస్‌లన్నీ ధ్వంసం
- చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్
- ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం

**న్యూఢిల్లీ, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి..నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా...కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది.

-మిగతా 2 లో



## ఆపరేషన్ సిందూర్ లో కీలక ఉగ్రవాదులు హతం

వివరాలు వెల్లడించిన రక్షణశాఖ వర్గాలు

**న్యూఢిల్లీ,**
ఆపరేషన్ సిందూర్‌లో జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్ర సంస్థలకు సంబంధించిన కీలక ఉగ్రవాదులను భారత ఆర్మీ మట్టుబెట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మే 7వ తేదీ బుధవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని లష్కరే తోయిబా, జైషేతోపాటు- తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ దాడి చేసింది. భారత దాడుల్లో 100మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు- అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, చనిపోయిన వారిలో లష్కరే తోయిబా,

-మిగతా 2 లో

# ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

(మొదటి తరువాయి)

నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలుబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు
పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి.

### 27న కేరళను తాకనున్న
# రుతుపవనాలు

(మొదటి తరువాయి)

ముందుగానే నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయి. సెప్టెంబరు 17న రుతుపవనాల ఉపసంహరణ ప్రారంభమవుతుంది. ఆ తదుపరి నెల 15 నాటికి ఇది ముగుస్తుంది. ఈసారి వర్షపాతం సాధారణం కంటే అధికంగా నమోదు అవుతుందని ఐఎండీ ఏప్రిల్ నెలలోనే తెలిపింది. సాధారణం కంటే తక్కువగా వర్షపాతం కురిసే ఎల్‌నినో పరిస్థితులు లేవని చెప్పింది. భారత్‌లో 52 శాతం నికర సాగు భూమికి వానలే ఆధారం. భారత్‌లోని వ్యవసాయ ఉత్పత్తిలో దీని నుంచి 40 శాతం దిగుబడి వస్తుంది. ఇండియాలో ఆహార భద్రతతో పాటు- ఆర్థిక స్థిరత్వానికి నైరుతి రుతు పవనాలది ప్రధాన పాత్ర. 'నాలుగు నెలల రుతుపవన కాలంలో (జూన్ నుంచి సెప్టెంబర్ వరకు) భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలిక సగటు- 87 సెంమీలో 105 శాతం వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశాం' అని అధికారులు అప్పట్లో ప్రకటించారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణంగా భారతదేశంలో దాదాపు 87 సెంమీ వర్షం పడుతుంది. దీనిని దీర్ఘకాలిక సగటు- అంటారు. ఈ సంవత్సరం మాత్రం మొత్తం వర్షపాతం 87 సెంమీలో 105 శాతం ఉంటు-ందని అంచనా వేశారు. అంటే 91.35 సెంమీ వర్షపాతం పడుతుందని అంచనా వేసినట్లు- లెక్క. దేశ వ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి నైరుతి రుతుపవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

## పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

(మొదటి తరువాయి)

పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థయిర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు.

## భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర

(మొదటి తరువాయి)

పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఒవైసీ పాల్గొన్నారు.భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. మాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుందని ఒవైసీ అన్నారు. భారత జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.

# ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే

(మొదటి తరువాయి)

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది. భారత్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ కీలక పరిణామం చోటు-చేసుకుంది. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే గత రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ చేసిన డ్రోన్ల దాడులను భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంది. ఆ దాడులకు ప్రతిస్పందనగా భారత ఆర్మీ ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై ఎటాక్ చేసి ధ్వంసం చేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇండియన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల నుంచి గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడి నుంచి దాడులు కూడా చేశారు. భారత సైన్యం సత్వరమే స్పందించి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఇప్పుడు లాంచ్‌ప్యాడ్‌ను ధ్వంసం చేయడంతో వారి మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలకు భారీ దెబ్బ తగిలిందని పోస్టులో భారత ఆర్మీ తెలిపింది.

# అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

(మొదటి తరువాయి)

భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలపై పడింది. ఈ క్రమంలో 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సిఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన డిన్నర్‌ను కూడా రద్దు చేసినట్టుగా తెలిసింది. ఇండో,- పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈనెల 31వ తేదీ వరకు నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా ఈ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు- చేస్తోంది. జూన్ 1వ తేదీన హైటె-క్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగనుండగా 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీ-ల్లో పాల్గొంటున్నారు.

# యుద్ధానికి బ్రేక్

(మొదటి తరువాయి)

భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రకటనతో వణికిపోయింది. మరోవైపు బలూచీస్థాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్ కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్ధానికి కాలు దువ్వింది. గత బుధవారం భారత్ ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయగానే ..పాక్ యుద్ధానికే దిగింది. దీంతో భారత్ తన దెబ్బ ఎలావుంటుందో రుచి చూపింది. ఈ దెబ్బకే దిమ్మతిరిగిన పాక్ చేతులెత్తేసింది. ఇప్పటికే అక్కడి ఎంపిలు పాక్‌ను దమ్మెత్తి పోశారు. యుద్ధం చేయలేమని హెచ్చరించారు. వినకుండా ఆర్మీ చీఫ్ మునీర్ ఒత్తిడితో కాలుదువ్వి...కాళ్లు విరగొట్టుకుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్- పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడిం చారు. ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగి స్తుందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడితో కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ఇప్పుడు భారత్ కన్నెర్ర చేయడంతో దిగ్గుతోచని పరిస్థితుల్లో పడింది. ఓవైపు ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందంటూ ప్రపంచ దేశాల ముంగిట రుణాల కోసం వెంపర్లాడుతూ, ఉద్రిక్తతలు తగ్గించేందుకు ముందుగా భారత్ చొరవ తీసుకోవాలంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. మరోవైపు, సొంత పౌరుల ప్రాణాలు బలపెట్టేందుకు నిస్సిగ్గుగా సిద్ధమవుతోంది. పాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరికి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఈ పరిస్థితులకు ముగింపు లభించింది. అయితే శాంతి అంటే బలహీనత మాత్రమే కాదు. అది సమర్థత, స్థిరత్వం, దేశ ప్రజల పట్ల నిబద్ధత గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఈ పరిణామం శాంతిని నిలుపు కోవడంతోపాటు సైనిక శక్తి ఎలా ఉపయోగిస్తుందో భారత్ మరోసారి పాకిస్తాన్ సహా అనేక దేశాలకు చూపించింది. ఈ క్రమంలో ఇరు దేశాల ప్రజల ప్రాణాల గురించి ఆలోచించిన భారత్ చివరకు శాంతి విధానానికి సమ్మతించింది. భారత్‌పై ఇటీవల పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆ దేశ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా మరోసారి తన నీచ బుద్ధిని, చేతకానితనాన్ని చాటుకున్నారు. ఇందుకు నిస్సిగ్గుగా పార్లమెంటును వేదికగా చేసుకున్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే మదర్సాలలో చదువుకునే విద్యార్థులను రెండవ రక్షణ కవచంగా ఉపయోగిస్తామని ఖవాజా ఆసిఫ్ పార్లమెంటులో ప్రకటించారు. అయితే భారతదేశం ప్రతీకార చర్యతో పాకిస్థాన్ పూర్తిగా భయపడింది. మధ్యవర్తిత్వం కోసం అమెరికాను ఆశ్రయించింది. అమెరికా భారత్- పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించింది. పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించింది. భారత్-పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.. కాల్పుల విరమణకు భారత్-పాక్ అంగీకరించాయి.. భారత్-పాకిస్థాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించాం.. రాత్రంతా భారత్-పాకిస్థాన్‌లతో చర్చలు జరిగాయి.. రెండు దేశాలకు నా అభినందనలు.. తక్షణమే కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే పాక్ గతచరిత్ర చూస్తే ఏనాడు కాల్పుల విరమణను పాటించలేదు. ఇప్పుడు ఎలా అంగీకరిస్తారన్నది చూడాలి.

## ఆపరేషన్ సిందూర్ లో కీలక ఉగ్రవాదులు హతం

(మొదటి తరువాయి)

జైషే ఉగ్రసంస్థల్లో కీలకంగా ఉన్న ముదస్సర్ ఖాదియన్ ఖాస్, హాఫీజ్ ముహమ్మద్ జమీల్, మొహమ్మద్ యూసుఫ్ అజార్, ఖలీద్ (అబు ఆకాషా), మొహమ్మద్ హసన్ ఖాన్ అనే ఐదుగురు ఉగ్రవాదులు ఉన్నారని వర్గాలు తెలిపాయి. ఇందులో మొహమ్మద్ యూసుఫ్ అజార్.. జైషే చీఫ్ మసూద్ అజార్ బావమరిది అని నివేదికలు వెల్లడించాయి. కాగా, ఈ దాడుల్లో మసూద్ ఇప్పటికే తన



సోదరుడిత్ సహా 10 కుటు-ంబ సభ్యులు, నలుగురు సన్నిహితులను కోల్పోయాడు. ఈ విషయాన్ని అంగీకరిస్తూ లేఖ కూడా విడుదల చేశాడు. ఎయిర్ ఇండియా హైజాక్ సూత్రదారి తొలగించబడిన ఈ ఉగ్రవాదులు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలలోని అత్యంత ఉన్నత స్థాయి వ్యక్తులలో కొందరు, లష్కరే తోయిబా మరియు జైషే మొహమ్మద్ రెండింటితో బలమైన సంబంధాలు కలిగి ఉన్నారు.

## 2025 మే 11, ఆదివారం తెలుగు పంచాంగం



మాసం- పక్షం
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
చతుర్దశి: మే 10, సాయంత్రం 5:30 నుండి మే 11, రాత్రి 8:02 వరకు
పౌర్ణమి: మే 11, రాత్రి 8:02 నుండి మే 12, రాత్రి 10:25 వరకు
నక్షత్రం
స్వాతి: మే 11, తెల్లవారుజామున 3:15 నుండి మే 12, ఉదయం 6:17 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:49
సూర్యాస్తమయం: సాయంత్రం 6:35
చంద్రోదయం -చంద్రాస్తమయం
చంద్రోదయం: సాయంత్రం 5:39
చంద్రాస్తమయం: మే 12, తెల్లవారుజామున 4:47
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:12 - 5:00
అభిజీత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:46 - 12:37
అమృతకాలం: రాత్రి 8:22 - 10:10
అశుభ సమయాలు
రాహుకాలం: సాయంత్రం 5:00 - 6:35
యమగండం: మధ్యాహ్నం 12:12 - 1:48
దుర్ముహూర్తం: సాయంత్రం 4:53 - 5:44
వర్జ్యం: ఉదయం 9:33 - 11:21

# రక్త దానం చేయండి ప్రాణాలు కాపాడండి






**కల్వకుర్తి, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉచిత రక్తదాన శిబిరాన్ని డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు వారు మాట్లాడుతూ రక్తదానం ద్వారా అత్యవసర సమయంలో (అనగా శస్త్రచికిత్సలు, ప్రమాదాలు, ప్రసవ సమయంలో) రోగుల ప్రాణాలను కాపాడవచ్చు అని అన్నారు రక్తదానం ఒక సామాజిక బాధ్యత, ఇది సమాజంలో ఐక్యతను మరియు సహాయ భావనను పెంపొందిస్తుంది అని అన్నారు అదేవిధంగా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం సా జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు యశోద భాయ్,మాజీ కౌన్సిలర్ శానవాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ రాములు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యురాలు రేష్మ,సీనియర్ రిపోర్టర్ దున్న భాస్కర్, యువ నాయకులు పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం, శివ, ఆసుపత్రి సిబ్బంది శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# 12 నుండి రాజీవ్ యువవికాస్ బ్యాంకు ఇంటర్వ్యూ లు




**కల్వకుర్తి, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో రాజీవ్ యువ వికాసం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం 12 వ తేదీ నుంచి బ్యాంకు ల వారీగా ఇంటర్వ్యూ లు ఉంటాయని మహమ్మద్ షేక్ తెలిపారు. లబ్ధిదారులకు మున్సిపల్ కార్యాలయం నుండి ఫోన్ ద్వారా సమాచారం అందించబడుతుందని తెలియజేశారు.

# ఘనంగా నీల రవీందర్ జన్మదిన వేడుకలు

-జన్మదినం సందర్భంగా ప్రజలకి మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**షాద్ నగర్, మే 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణలోని స్థానిక పోచమ్మ గుడి చలివేంద్రం వద్ద శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో రవీందర్ పుట్టిన సందర్భంగా మజ్జిగ పంపిణీ, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ మాట్లాడుతూ సామాజిక సేవలో ముందుండే నీల రవీందర్ ఇటువంటి సామాజిక కార్యక్రమాలు జన్మదిన సందర్భంగా చేయడం ఎంతో అభినందించకదగ్గ విషయమని కొనియాడారు,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గందె సురేష్, నీల రవీందర్, ఎల్కుర్తి శీను,గజవాడ యశ్వంత్, , తాటి శెట్టి శ్రీకాంత్, గుడిపాటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సేనకు రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ

-ఫరూక్నగర్ మండల్ బీసీ సేన మహిళ అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలోచించోడు గ్రామంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

- మహిళ గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా వడ్ల సుజాత



**ఫరూక్ నగర్, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఫరూక్ నగర్ మండల్ చించోడు గ్రామంలో జాతీయ బీసీ సేన మండల అధ్యక్షురాలు జలజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చించోడు గ్రామ మహిళా బీసీ సేన అధ్యక్షురాలు ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిసి సేన నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి నియోజకవర్గం కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ ఫరూక్ నగర్ మండలం అధ్యక్షులు మేకల వెంకటేష్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు చిన్న బాల్రాజ్ చౌదర్ గూడా మండల్ మహిళా అధ్యక్షురాలు పేట జయ శ్రీకాంత్ మహిళ కార్యవర్గం స్రవంతి, వసంత, శారద పాల్గొని గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ మహిళా అధ్యక్షురాలుగా వడ్ల సుజాత, ఉపాధ్యక్షురాలుగా చాకలి కల్పన కార్యదర్శిగా గుంటి రంగమ్మ, బండాల శకుంతల, కోశాధికారిగా వడ్ల సుమలత లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు విద్య సామాజిక ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అదేవిధంగా బీసీలందరూ సమర్థంగా ఉండి సాధించుకోవాల్సిన బీసీలు కేవలం ఓట్ బ్యాంకు కాకుండా అన్ని రంగాలలో ఐక్యతగా ఉండి తమ హక్కులను సాధించుకోవాల్సిందిగా గ్రామ ప్రజలతో మమేకమై విన్నవించడం జరిగింది కార్యక్రమంలో గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి నూతన అడుగు

యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో



**వంగూరు, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని మండల ఎంపీడీవో బ్రహ్మచారి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్ అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాలలు తెరిచే నాటికి యూనిఫామ్ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయ్ నాయక్, రాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**వనపర్తి,మే 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):** వనపర్తి మండలం ఏర్రగట్టు తండా కి చెందిన రాత్లావత్ శాంతమ్మ, బాబు నాయక్ల కుమార్తె సుజాత,సాయి కుమార్ వివాహ రిసెప్షన్ కి హాజరైన లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల అధ్యక్షుడు వనం రాములు మధు కేశవరెడ్డి చిట్యాల రాము గోపాల్ నాయక్ నీలేష్ నాయక్ రాజు నాయక్ నన్ను నాయక్ కృష్ణ నాయక్ గోపాల్ నాయక్ నాగేష్ నాయక్, రాము నాయక్ , హనుమంతు నాయక్, రమేష్ నాయక్ పాండు నాయక్, తదితరులు ఉన్నారు.

## నూతన దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**యాచారం మే 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):** యాచారం మండలంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ తల్లి, మాల్కమ్మ తల్లి దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి మల్కమ్మ తల్లి దీవెనలు ఎల్లప్పుడూ గ్రామ ప్రజల పైన ఉండాలని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఎత్తున పాల్గొన్నారు .

## శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి శివాలయం దేవాలయం విద్యుత్ లైన్ తొలగింపుకు నిధులువిడుదల చేసిన రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్...

-చొరవ తీసుకున్న డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ...

**షేక్ పెట్, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** షేక్పేట్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లోని శ్రీ శ్రీ లక్ష్మి గణపతి శివాలయం సమీపంలోని 11 కెవి ఓవర్ హెడ్ ఎలక్ట్రిక్ లైను ఉండడంతో అక్కడికి వచ్చే భక్తులకు మరియు స్థానికులకు చాలా ఇబ్బందిగా మారింది. ఈ విషయంపై టెంపుల్ కమిటీ షేక్పేట్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డి.సత్యనారాయణ దృష్టిక తీసుకురావడం జరిగింది. దీంతో ఆయన రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ నోటీస్ కు తీసుకెళ్లడంతో వెంటనే స్పందించారు. ఎంపీ ఆదేశాలతో 11 కెవి విద్యుత్ లైన్ ను తొలగించడానికి విద్యుత్ డిఈ, ఎఈ లు ప్రతిపాదనలను రూపొందించారు. దీంతో విద్యుత్ లైన్ తరలింపుకు అవసరమైన ఎంపీ లాడ్స్ నుంచి 1, 04, 993 రూపాయలను నిధులను మంజూరు చేశారు. ఇదిలా ఉండగా టెంపుల్ కమిటీ చైర్మన్ సి.నర్సింగ రావు, కార్యదర్శి సిహెచ్.మల్లేష్, ప్రధాన కార్యదర్శులు హరి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్, షేక్పేట్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డి.సత్యనారాయణ లకు ధన్యవాదాలు తెలిపారు. సమస్య పరిష్కారానికి సహకరించిన విద్యుత్ శాఖ అధికారులను ఈ సందర్భంగా అభినందించారు.

# పాఠశాల పక్కనే ప్రమాదకర డ్రైనేజీ

**జగిత్యాల మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల పక్కనే సీసీ రోడ్డు కింద ఉన్న డ్రైనేజీ వ్యవస్థ ధ్వంసమై రోడ్డు పక్కన గొయ్యిల మారింది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే గ్రామానికి మెయిన్ రోడ్డు వీటి మధ్య డ్రైనేజీ గొయ్యి స్కూల్ బడిలోకి అడుగుపెట్టే విద్యార్థులకు ఇబ్బందిగా మారింది ఇప్పటివరకు పలుమార్లు గ్రామస్తులు పడిపోవడం, గాయపడటం జరుగుతున్నా, అధికారులు స్పందించడం లేదు. పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. డ్రైనేజీ గండం గురించి తెలిసే అధికారులే రోజూ అదే రహదారిపై ప్రయాణిస్తున్నా వారి నుండి స్పందన లేకపోవడం బాధాకరం. చదువు కోసం వెళ్లే చిన్నారి కాలు జారి పడ్డా, బాధ ఎవరిది? అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. రాజకీయంగా చైతన్యం నిండిన గ్రామం ఇప్పటికైనా అధికారులు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# ఘనంగా మార్కండేయఆలయ 67 వార్షికోత్సవం

-పూజ కార్యక్రమం లో పాల్గొన్న, గుండారపు కృష్ణ రెడ్డి (సింగిల్ విండో చెర్మన్)

**ఎల్లారెడ్డిపేట ప్రతినిది మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రం లో మార్కండేయ స్వామి ఆలయ 67 వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం పూజా కార్యక్రమం నిర్వహించారు అందులో పలువురు రాజకీయ నాయకులు ప్రజలు రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, రాపెల్లి దేవాంతం, వనం రమేష్, వనం ఎల్లయ్య, మ్యాన వేణు , దోమల భాస్కర్, రాపెల్లి అంబదాస్ , దేవదాస్, ఆడెపు భగవాన్, మేగీ కృష్ణ, దేవరాజు, చిరంజీవి, వనం శ్రీధర్, బోడ శీను, తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.

అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.

ఈమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.


**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## మారేపల్లి అలివేల కుటుంబాన్ని పరామర్శించిన మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన, మారేపల్లి అలివేల, అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న, సింగల్ విండో డైరెక్టర్,మట్ట వెంకటయ్య గౌడ్, మృతి దేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని, మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిమ్ముల తిరుపతిరెడ్డి, పుట్టా యాదయ్య, గంటల రామకృష్ణ, మారేపల్లి శీను, కొండిగారి శీను, మారేపల్లి లోకేష్,రేవల్లి రాజు, దాసరి మహేష్, గోరేటి భరత్, జంగి లి కొండల్, మట్ట భరత్ గౌడ్, పుట్టా శివ, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ సిరిసిల్ల ఇరిగేషన్ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



**సిరిసిల్ల, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకటాపూర్ మండలం అవునూరు మరియు అగ్రారాం గ్రామాల మధ్య చెక్ డ్యామ్ నిర్మాణం కోసం కాంట్రాక్ట్ పనికి సంబంధించిన రూ.50 లక్షల బిల్లును మంజూరు చేయడానికి రూ.60 వేలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అర్రం రెడ్డి అమరేందర్ రెడ్డిని కరీంనగర్‌లోని తన నివాసంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

## ప్రతి గింజ ప్రభుత్వం కొంటుంది, రైతులు అధైర్య పడవద్దు

**జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**వనపర్తి,మే 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రైతులు అధైర్య పడవద్దని, ప్రతి గింజను కొంటామని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు రైతులకు భరోసా ఇచ్చారు. శనివారం వీపనగండ్ల మండలంలోని కల్వరాల, తూముకుంట, వెలుగొండ వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని, వారం రోజుల్లో ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. తాలు, గడ్డి, మట్టి లేకుండా నిబంధనల ప్రకారమే వడ్లు ఇవ్వాలని రైతులను సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక లారీ పెట్టాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.

# ఇదే చివరి యుద్ధం కావాలి




ఏప్రిల్ 22 న జమ్ము కాశ్మీర్లోని పహల్గాం వద్ద గల బైసరన్ లోయలో 26 మంది పర్యాటకులపై, పాకిస్తాన్ ప్రేరేపిత లష్కరితోయిబా ప్రతినిధిగా చెప్పబడే రెసిస్టెన్స్ ఫ్రంట్ దాడి చేసి ఆ పర్యాటకులు హిందువులని నిర్ధారించుకొన్నాక చంపేసింది. కాశ్మీర్లో 370 ఆర్టికల్ ను రద్దు చేయడం, ఎన్నికలు సజావుగా నిర్వహించటం, శరవేగంగా అభివృద్ధి సాధించడం, క్రమంగా పర్యాటకులు రావడం, స్థానిక కాశ్మీరులకు ఉపాధి లభించటం అనేది పాకిస్థాన్ కు కంటగింపుగా తయారైంది. ఇస్లాం విస్తరణ వాదం కోసమే జన్మించిన పాకిస్తాన్ భారత్ అనుసరిస్తున్న విధానాల్ని తట్టుకోలేకపోయింది. నమ్మకద్రోహం, ద్వంద్వ వైఖరి, అబద్ధాలు ఆడటమే తన విధానంగా మార్చుకున్న పాకిస్తాన్ క్రమంగా అంతర్జాతీయ సమాజం నుండి దూరమయింది. భారత దౌత్య పరంగా ఈ విజయాన్ని సాధించింది. పాకిస్తాన్ కుయుక్తులను అంతర్జాతీయ వేదికలపై సాక్షాదారాలతో భారత్ నిరూపించింది. బొంబాయి పేలుళ్ల కుట్ర ధారుడు అయిన తాహపూర్ రాణాను భారత్ కు రప్పించింది. అమెరికాలో ట్రంప్ అధికారంలోకి రాగానే అంతర్జాతీయ పరిస్థితులు మారిపోయాయి.

### పూర్వరంగం

1. పాకిస్తాన్ ఏర్పడినప్పటి నుండి భారత్ కు పక్కలో బళ్ళెంగా తయారైంది. భారత్ లో అంతర్గత సమస్యలు సృష్టించడంలో పాకిస్తాన్ చాలావరకు కృతకృతీరాలైంది.
2. భారత్ పొరుగు దేశమైన బాంగ్లాదేశ్ ను పాకిస్తాన్ ఐఎస్ఐ చీఫ్ లెఫ్ట్ నెంట్ జనరల్, అసిన్ మాలిక్ పర్యటించారు.బంగ్లా పాలకుడైన మహమ్మద్ యూనస్ పాకిస్తాన్ కు అనుకూలంగా మారడం జరిగింది. అక్కడ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ప్రారంభమైన ఉద్యమం షేక్ హసీనా నిష్క్రమణ, చివరికి హిందువుల పై మారణ హెూమానికి దారితీసింది.ఇది పాకిస్తాన్ ఆడుతున్న నాటకంలో ఒక భాగం.
3. గత ఏడాది మమ్మద్ యూనస్ కైరో లో జరిగిన %ణ%8 శిఖరాగ్ర సమావేశ అనంతరం పాకిస్తాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్ తో సమావేశమయ్యారు. అలాగే మహమ్మద్ యూనిస్ మార్చ్ 26-29 వరకు చైనాలో పర్యటించారు. బంగాళాఖాతం కు తామేరక్షకులను ప్రకటించాడు. భారత్ కు చెందిన ఈశాన్య రాష్ట్రాలను చికెన్ నెక్ వద్ద దాడి చేసి వేరు చేస్తామని ప్రకటించాడు. దీని వెనక కథా, స్క్రీన్ ప్లే, దర్శకత్వం పాకిస్తాన్ నడుపుతోందని అందరికీ తెలుసు.
4. ఆగస్టు 8న భారత పార్లమెంట్ లోని లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదించబడింది. రాజ్యసభలో కూడా ఆమోదించబడింది. అయితే ఈ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఇస్లాం మతోన్మాదులకు బలాన్ని చేకూర్చాయి. వెంటనే రాష్ట్రమంతా హింస చెలరేగింది. హిందువుల ప్రాణాలు, ఆస్తులు,మానాలు కొల్లగొట్టబడ్డాయి. ఈ హింస వెనక పాకిస్తాన్, బాంగ్లాదేశ్ శక్తులు ఉన్నాయనేది జగత్ విధితమే.
5. రైతుల ఉద్యమం పేరుతో ఎర్రకోట పై దాడి, దాని వెనుక ఉన్న ఖలిస్థాన్ తీవ్రవాదులు, పాకిస్తాన్ పన్నాగం, ప్రపంచానికి తెలుసు.
6. బైసరన్ లోయలో 26 మంది హిందువులను చంపటం ద్వారా పాకిస్తాన్ ప్రేరిత ఉగ్రవాద సంస్థలు అలజడి లేపాయి.అదే సమయంలో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ సయ్యద్ అసిం మునీర్ అహ్మద్ షా,హిందూ ముస్లింల మధ్య విభేదాలు సృష్టించే విధంగా రెచ్చగొట్టే వాక్యాలు చేసి తన బుద్ధిని చాటుకున్నాడు.

బైసరన్ హత్యోదంతం తర్వాత భారత ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సౌదీ పర్యటనలో ఉన్న భారత ప్రధాని మోడీ వెంటనే తన పర్యటన రద్దు చేసుకొని ఢిల్లీ తిరిగి వచ్చారు. వస్తూనే విమానాశ్రయంలో ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. దేశ ప్రజలంతా ఒక త్రాటిపైకి వచ్చి పాకిస్థాన్ ను అంతం చేయాలని డిమాండ్ చేశారు.

మే 6వ తేదీన అర్ధరాత్రి దాటిన తర్వాత కేవలం 25 నిమిషాల సమయంలో పాకిస్తాన్లోని 4, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని 5 ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరట నేలమట్టం చేసింది.

మే 9వ తేదీన భారత సైన్యం పాకిస్తాన్లోని లాహెూర్లో గల ఏయిర్ డిఫెన్స్ సిస్టంను ధ్వంసం చేసింది.పాకిస్తాన్ తన మిస్సైల్స్ ను ఉపయోగించి భారత్లోని 14 నగరాలను నాశనం చేయాలనుకుంది. కానీ ఆ మిస్సైల్స్ ని మన సైన్యం కూల్చివేసింది. భారత్లోని పౌరులు కూడా పదుల సంఖ్యలో మరణించారు.

### జరగబోయే ప్రమాధాలు

1. ఇదే సరైన సమయమని బాంగ్లాదేశ్ తన మిలిటెంట్ల ను భారత్లోకి చొప్పించవచ్చు.
2. దేశంలో తిష్ట వేసిన రోహింగ్యాలు, పాక్,బంగ్లా జాతీయులు దుస్సహాసాలకు పాల్పడవచ్చు.
3. దేశంలో ఉన్న ఇస్లాం తీవ్రవాదులు షాపింగ్ మాల్స్, జన సమర్ధ ప్రాంతాలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్స్ ను లక్ష్యంగా చేసుకోవచ్చు.
4. అర్బన్ నక్సల్స్, హిందూ వ్యతిరేక శక్తులు వివిధ మాధ్యమాల్లో వదంతులు వ్యాప్తి చేయవచ్చు. ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించవచ్చు.
5. సున్నిత ప్రాంతాల్లో మత ఘర్షణలకు వివిధ దేశ ద్రోహ సంస్థలు ప్రయత్నించవచ్చు.

### మనం ఏమి చేయాలి?

1. వదంతులను నమ్మకూడదు, వ్యాప్తి చేయకూడదు.
2. అపరిచితులు, అనుమానితులు కనబడినట్లైతే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
3. గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్లు, షాపింగ్ మాల్స్ భద్రతను పెంచుకోవాలి.
4. యువత రక్త దానం చేసేందుకు సిద్దంగా ఉండాలి.
5. సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలను నిర్ధారించుకొన్నాకే నమ్మాలి.

### ప్రజలు ఏం ఆశిస్తున్నారు?

1.పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను అధీనంలోకి తీసుకోవాలి.
2.పాకిస్తాన్ నుండి బెలూచిస్థాన్ ను వేరు చేసి పాక్ ను బలహీన పరచాలి.
3.బంగ్లాదేశ్ దూకుడుకు కళ్ళెం వేయాలి.
4.అంతర్గత భద్రతకు సవాలుగా మారిన శక్తులను కూకటి వేళ్ళతో సహా పెకిలించి వేయాలి.
5.మేధావుల,పౌరహక్కుల,కుల,మత ముసుగులు వేసుకొన్న కుహనా లౌకికవాదులను తుదముట్టించాలి.

**జై హింద్**

వ్యాసకర్త
రుద్రోజు శ్రీనివాస్
సామాజిక కార్యకర్త
కరీంనగర్



## వేసవిలో దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

-పెబ్బేరు పోలీస్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
-పోలీస్టేషన్ పరిసరాలు, రికార్డులు,సిబ్బంది పనితీరుపై తనిఖీ
-పోలీస్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయాలని ఆదేశం.
-రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి. వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్.



**పెబ్బేర్,మే 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
వేసవిలో పిల్లలకు సెలవులు ఉండటంతో చాలామంది ప్రయాణాలు చేస్తారనీ, ఇదే అదునుగా దొంగలు చేతివాటం చూపిస్తారని, ఊళ్ళకు వెళ్లేవారు ఇంటి బయట నిద్రించేవారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్టేషన్ ను జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్టేషన్ పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలపై వాటి ప్రస్తుత స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా గట్టిగా గస్తీ నిర్వహిస్తూ ఆరికట్టాలను సూచించారు. పోలీస్టేషన్ లో నమోదైన కేసుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణ తప్పకుండా నవీకరిస్తూ ఉండాలని, ఎటువంటి పెండెన్సీ లేకుండా రికార్డుల నిర్వహణ చేయాలనే సూచించారు. పోలీస్టేషన్లో రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించి బాధితుల పట్ల వ్యవహరించే తీరును, ఫిర్యాదులను పరిష్కరించే తీరును పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులను నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మమేకమై సత్సంబంధాలను మెరుగుపరుచుకుంటూ, ఎలాంటి రిమార్కులు లేకుండా, ప్రజలలో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ సమాచార సేకరణలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారత్ పంతం

-భారత త్రివిధ దళాలకు హ్యాట్సాఫ్..."
సెల్యూట్ టూ ఇండియన్ ఆర్మీ"
-మోది కి చెప్పుకోమన్న ఉగ్రవాదుల
భరతం పడుతున్న త్రివిధ దళాలు...
-చెదిరిన సింధూరం సాక్షిగా "ఆపరేషన్ సింధూర్ "
తో దీటుగా బదులు , ప్రతీకారం ....
-పహల్గం లో ఆడబిడ్డలకు జరిగిన అన్యాయానికి
ఆడబిడ్డలతోనే దయాదీ దేశానికి గుణపాఠం,
-ఆపరేషన్ సింధూర్ కి నాయకత్వమై భరతమాత
నుదిటిన విజయ తిలకం దిద్దిన
వీరవనితలకు వందనం.....
-కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులు విచ్చలవిడిగా
దేశంలో జరిపిన దాడులకు, మారణ హెూమానికి
ఏనాడూ దీటుగా బదులివ్వలే..
ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనివ్వలే....
-సమర్థవంతమైన ప్రధాని మోదీ నాయకత్వంలో
ఉగ్రవాదుల పీచమనిచేలా కఠిన,
నిర్ణయాత్మక నిర్ణయాలు ....
-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్
బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...



**కరీంనగర్, మే 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం లో ఉగ్రముకలు జరిపిన దాడిలో 26 హిందూ పురుషులు ప్రాణాలు కోల్పోయారని , భార్యల కళ్ళముందే అతి కిరాతకంగా భర్తలను చంపి ఉగ్రవాదులు ఆడబిడ్డల నుదుటిన సింధూరాన్ని దూరం చేసి, మోడీకి చెప్పుకపోమన్న ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారతదేశం పంతంతో ఉందని, చెదిరిన సింధూరం సాక్షిగా "ఆపరేషన్ సింధూర్ " తో ఉగ్రముకులకు, దాయాది దేశానికి భారత్ దీటుగా బదులిచ్చిన నేపథ్యంలో దేశంలో అందరి నోట "సెల్యూట్ టూ ఇండియన్ ఆర్మీ" అనే మాట వినిపిస్తుందని , ఉగ్రవాదులకు, పాకిస్తాన్ కు, ప్రపంచ దేశాలకు దేశశక్తిని చాటి చెప్పిన భారత త్రివిధ దళాల కు హ్యాట్సాఫ్ చెబుతూ ప్రతి భారతీయుడు గర్వంతో, ఆనందంతో ఉన్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ పహల్గాం ఉగ్రముకలు అత్యంత కిరాతకంగా జరిపిన కాల్పులతో ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకొని హత్య చేయడం వల్ల అనేకమంది స్త్రీలు వితంతువులుగా మిగిలిపోయి, సింధూరం ను కోల్పోయారన్నారు. బాధిత మహిళలకు సాంఘిక న్యాయం చేసేలా, పసుపు కుంకుమలు కోల్పోయిన తల్లులకి న్యాయం చేయడానికి దేశ త్రివిధ దళాలు చేపట్టిన " ఆపరేషన్ సింధూర్" బాధ్యతలను ఆడబిడ్డ లకే బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఆర్మీ, నేవీ లకు చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ ల నాయకత్వంలో "ఆపరేషన్ సింధూర్"మొదలైందని, పాకిస్తాన్లోని 9 ఉగ్ర శిబిరాలపై మెరుపు దాడులు చేపట్టి, వందమంది ఉగ్రవాదులను హతమార్చారని పేర్కొన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం చేసిన దాయాది దేశ ఉగ్రముఖలకు, అదే ఆడబిడ్డలతో తగిన గుణపాఠం, బుద్ధి చెప్పారని, ఆపరేషన్ సింధూర్ కి నాయకత్వం వహించి భరతమాత నుదుటిన వీర విజయ తిలకం దిద్దిన వీర వనితలు , కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లకు యావత్ దేశం వందనాలు తెలియజేస్తుందని చెప్పారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బ తీసేలా వ్యవహరించే వారిపై మోడీ ప్రభుత్వం కఠిన వైఖరితో ఉందని తెలిపారు. ఉగ్రవాదుల పీచమని చేలా ప్రధాని మోదీ కఠిన, నిర్ణయాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. సమర్థవంతమైన ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ పాలన విజయవంతంగా కొనసాగుతుందని , ఏ విషయంలోనూ ప్రపంచం ముందు తలవంచే పరిస్థితుల్లో నేడు భారతదేశం లేదన్నారు. పహల్గం లో ఉగ్రవాదులు చేసిన దాడి, అన్యాయాన్ని నిలదీసిన ఒక బాధిత మహిళతో ఆ ఉగ్రవాదులు చెప్పిన ఒక్క మాట (మోడీకి చెప్పుక పో) నేడు పాకిస్తాన్ కు ముచ్చెమటలు తెప్పిస్తుందని, యుద్ధ భయం ఏమిటో రుచి చూపించి, . ఇండియన్ ఆర్మీ పవర్ ఏంటో దాయాది దేశానికి మరొకసారి తెలిసి వచ్చేలా చేసిందన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉగ్రవాదుల దాడులు జరిపి , మారణ హెూమం సృష్టించి వందల సంఖ్యలో సామాన్య ప్రజలు ప్రాణాలను గాలిలో కలిపేసిన ఉగ్రవాదులను మట్టి కరిపించే ప్రయత్నం కాంగ్రెస్ ఏనాడు చేయలేదని విమర్శించారు. ఉగ్రవాదులను తుదముట్టించే శక్తి సామర్థ్యాలు, ధైర్య సాహసాలు ఇండియన్ ఆర్మీకి ఉన్నా కాంగ్రెస్ హయాంలో ఆర్మీ కి పూర్తి స్వేచ్ఛను ఇవ్వలేదన్నారు. కానీ మోడీ ప్రభుత్వం ఉగ్రవాదుల ఏరివేతల విషయంలో కఠిన వైఖరితో ఉందని, దేశ భద్రత విషయంలో భారత త్రివిధదళాలకుపూర్తిస్వేచ్ఛనిచ్చిందన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ లతో ఇండియన్ ఆర్మీ సత్తా ఏంటో ప్రపంచానికి చూపెట్టిందన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

– సిఐటీయూ మండల కో కన్వీనర్ ప్రభావతి

**ఉర్కొండ, మే 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఊరుకొండ మండల సిఐటియు కమిటీ మండల కో కన్వీనర్ ప్రభావతి అధ్యక్షతన కమిటి సమావేశం ఏర్పాటు చేశారు వారు మాట్లాడుతూ ఈనెల 20 వ తేదీన జరిగే సమ్మె గోడ పత్రిక విడుదల చేస్తూ దేశవ్యాప్తంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్స్ అన్నీ కలిపి ఐక్యమత్యంతో నిర్వహించబోతున్నాయన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లుతున్నది కార్పొరేట్ల ప్రయోజనం కోసం




నాలుగు లేబర్ కోడులను అమల్లోకి తెచ్చి 12 గంటల పనిని చట్టబద్ధం చేయచూస్తున్న బిజెపి ప్రభుత్వానికి కళ్ళు తెరిచే విధంగా కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని స్కీమ్ వర్కర్లు వివిధ రంగాలలో పనిచేస్తున్న మిడ్ డే మీల్స్, ఐకెపి వివోఏ, ఆశా, అంగన్వాడి ,ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామీణ ఉపాధి కార్మికులు ,అసంఘటిత రంగ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులు పెద్ద సంఖ్యలో ఆర్గనైజ్డ్, అనార్గనైజ్ సెక్టార్కు సంబంధించిన కాంట్రాక్ట్ ఉద్యోగులు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ సమ్మె లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఊరుకొండ మండల కమిటీ అధ్యక్షుడు చంద్రయ్య, నాయకులు నారాయణ, జంగయ్య, ఆంజనేయులు, పద్మ శంకరమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ భాగ్య, మణెమ్మ మిడ్ డే మీల్స్ యూనియన్ మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల బతుకుల్లో వెలుగు పోసే పథకానికి శ్రీకారం

-అచ్చంపేటలో ప్రారంభానికి సీఎం రేవంత్ రానున్నందున జోరుగా ఏర్పాట్లు





**అచ్చంపేట, మే 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

గిరిజనుల అభివృద్ధికి దోహదపడేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరా సౌర గిరిజల వికాస పథకం ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 18న ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అచ్చంపేటకు వచ్చి ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అచ్చంపేట ఏజెన్సీలో ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ఈ పథకం అమలులో భాగంగా జిల్లాలోని అంతరించిపోయే గ్రామాలకు విద్యుత్ సౌకర్యం, సౌర శక్తి ఆధారిత జీవనోపాధి పథకాలు, మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, ఆర్డీవో మాధవి, డీఎస్పీ శ్రీనివాసులు, స్థానిక పోలీసు అధికారులు, ఎంపీడీవోలు, ఐటిడిఏ అధికారులు సమీక్షించారు. పిఏసి సభ్యుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ వారితో కలిసి పర్యటనలో పాల్గొన్నారు. తర్వాత మున్నూరులోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాటులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ సమీక్షలో సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ, పలువురు మండల చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా గిరిజన కుటుంబాల్లో వెలుగు నింపుతూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ముందడుగు పడనుంది. గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ ఆధారిత ఉపకరణాల ద్వారా విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు.

# కొల్లాపూర్ ఎస్బిఐ బ్యాంకులో మంటలు




**కొల్లాపూర్, మే 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని సంత బజార్ ఎస్బిఐ బ్యాంకులో సెక్యూరిటీ కూర్చునే కుర్చీపై మోటార్ వైర్ల షాట్ సర్క్యూట్ ద్వారా వచ్చిన నిప్పులు కుర్చీ పై పడడంతో మంటలు అంటుకున్నాయి... కుర్చీ పూర్తిగా కాలిపోయింది... గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఫైర్ ఇంజన్ వారు వచ్చి మంటలను ఆర్పారు... అయితే ఈ ప్రమాదం ద్వారా బ్యాంకులో కూడా మంటలు వ్యాపించినట్లు చెబుతున్నారు.. మొత్తానికి ఫైర్ ఇంజన్ సకాలంలో రావడంతో ఎలాంటి ప్రమాదం జరగనట్లు చెబుతున్నారు. మొత్తానికి కరెంటు సప్లై బంద్ చేశారు. మంటలను ఆర్పివేశారు మరి పూర్తిస్థాయిలో బ్యాంకులో ఏం జరిగిందని, ఎందుకు మంటలు వ్యాపించాయి, ఎంత నష్టం నష్టం జరిగిందనేది బ్యాంక్ మేనేజర్ ద్వారా తెలిసేది ఉంది.

# ఆపరేషన్ సింధూర్ ను స్వాగతిస్తున్నాం

-కె.వెంకట్రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు



**మే 10(నీలగిరి ఎక్స్ ప్రెస్): పెద్దమందడి ప్రతినిధి**

ఉగ్రవాదం దేశభద్రతకు పెను సవాలుగా మారిన నేపథ్యంలోఅది ఏ రూపంలో ఉన్న తుద ముట్టించాల్సిందేనని పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కె.వెంకట్రామి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజమ్మూ కాశ్మీర్లోని పహాల్గాం, బైసరన్ పర్యాటక ప్రాంతాల్లో ఉగ్రదాడులకు ప్రతీకారంగా భారత సైన్యం మంగళవారం రాత్రి అత్యాధునిక మిస్సైల్స్ తో, పాకిస్థాన్లోని ఉగ్ర శిబిరాలపై దాడులు చేసి సుమారు వందమంది భారత త్రివిధ సైనిక దళాల పరాక్రమం అసామాన్య మైనదని కొనియాడారు. భారతదేశం ఎంతో శాంతికాముఖ దేశమైన శత్రుదేశాలకు తగు రీతిలో బుద్ధి చెప్పగలదని సింధూర్ ఆపరేషన్ తో ప్రపంచానికి తెలిసిందన్నారు.పాకు వెన్నులో వణుకు పుట్టించిన తమ సైనిక దళాల్లోని మహిళా మణుల ధైర్యసాహసాలు తమకి ఎంతో గర్వకారణం అని ప్రశంసించారు.భారత దేశాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నుతున్న పాకిస్తాన్ ఉగ్రవాద మూలాలను అణచాల్సిన సమయం ఇదేనని, ఆపరేషన్ సింధూర్ ను స్వాగతిస్తున్నామని అన్నారు. యుద్ధ రంగంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి 140 కోట్ల భారతీయులు అండగా ఉండారన్నారు. పార్టీలకు విన్నపం ఏమంటే, కలిసి మెలిసి ఉంటూ కష్ట కాలంలో దేశ సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాకిస్తాన్ పై కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న సైనిక చర్యలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు.ఈ సమయంలో దేశానికి మొత్తం అండగా నిలవాలని, ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కె.వెంకట్రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన వధూవరులు మధుకర్ – మానస లను ఆశీర్వదించిన.

మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

**నల్లబెల్లి, మే 10, (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య సీతారాం– కమల కుమారుడు మధుకర్– మానస ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు.సుఖినే రాజేశ్వరరావు , మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు గండు శ్రీధర్ యాదవ్, సీనియర్ నాయకులు కొల్లూరి శంకర్ రావు. వైనాలా రవి. హింగే లింగమూర్తి . ఇంగోలి విజేందర్. గుగులోతు రఘు. ఇస్లావత్ గణేష్. మేడిపల్లి సదయ్య . తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ప్రజలకు అండగా ఉంటాం

-మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం
-కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడి

**శ్రీనగర్, మే 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** గత రెండు రోజుల నుంచి జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాలపై పాక్ జరుపుతున్న దాడుల్లో దాదాపు 20మంది పౌరులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేయడంతో.. పాక్ కూడా సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. నియంత్రణ రేఖ వెంట పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి దాడులకు తెగబడుతోంది.



కశ్మీర్‌లోని శ్రీనగర్, రాజౌరి, పూంఛ్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో పాక్ డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వ అధికారి రాజ్‌కుమార్ థప్పా సహా దాదాపు 20మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా..పదుల సంఖ్యలో గాయపడ్డారు. పౌరులు, ప్రభుత్వ ఉన్నతాధికారి మృతి పట్ల జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కరోజు ముందే తాను అధ్యక్షత వహించిన ఆన్‌లైన్ సమావేశంలో రాజ్‌కుమార్ పాల్గొన్నారని.. ఇంతలోనే రాజౌరిలోని ఆయన ఇంటిపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. శనివారం వేకువజామున కూడా భారత్‌పై పాకిస్థాన్ సైన్యం దాడులకు పాల్పడింది. రాత్రి నుంచే సరిహద్దు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల బాంబుపేలుళ్లు వినిపించడంతో అధికారులు అప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేసి 'బ్లాకౌట్' పాటించారు. శ్రీనగర్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో ఉదయం కూడా పేలుళ్ల శబ్దాలు వచ్చినట్లు- స్థానికులు పేర్కొన్నారు. కాగా పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు సైరన్లు మోగిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో మరోసారి శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భారీగా పేలుళ్లు సంభవించినట్లు- శబ్దాలు వచ్చినట్లు- అధికారులు పేర్కొన్నారు.

# భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ ట్రక్కు ప్రారంభం

**రాయ్‌పూర్, మే 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ శనివారం భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ ఇంధన సెల్ ట్రక్కును ప్రారంభించింది. దీని ద్వారా కాలుష్య రహిత రవాణాను ప్రోత్సహించవచ్చు. ఈ హైడ్రోజన్-శక్తితో నడిచే ట్రక్కులు కంపెనీ లాజిస్టిక్స్ కార్యకలాపాల్లో ఉపయోగించే డీజిల్ వాహనాలను క్రమంగా భర్తీ చేయనున్నాయి. స్మార్ట్ టెక్నాలజీ, మూడు హైడ్రోజన్ ట్యాంకులతో కూడిన ప్రతి ట్రక్కు 200 కిలోమీటర్ల పరిధిలో 40 టన్నుల వరకు సరుకును తీసుకెళ్లగలదు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి రాయ్‌పూర్‌లో మొదటి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. గారే పెల్మా బ్లాక్ నుండి రాష్ట్ర విద్యుత్ ప్లాంట్‌కు బొగ్గును రవాణా చేయడానికి ఇది ఉపయోగించబడుతుంది. భారతదేశంలో మొట్టమొదటి హైడ్రోజన్-శక్తితో నడిచే ట్రక్కును ఛత్తీస్‌గఢ్‌లో ప్రారంభించడం రాష్ట్ర స్థిరత్వానికి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని సీఎం



అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మన కార్బన్ పాదముద్రను గణనీయంగా తగ్గిస్తాయని, పరిశ్రమకు కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తాయని తెలిపారు. దేశ విద్యుత్ డిమాండ్లను తీర్చడంలో ఛత్తీస్‌గఢ్ ముందంజలో ఉండటమే కాకుండా స్థిరమైన పద్ధతులను అవలంబించడంలో కూడా ముందుందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ యాజమాన్యంలోని ఛత్తీస్‌గఢ్ స్టేట్ పవర్ జనరేషన్ కంపెనీ లిమిటెడ్, గారే పెల్మా బ్లాక్‌కు గని డెవలపర్, ఆపరేటర్‌గా అదానీ ఎంటర్‌ప్రైజెస్‌ను పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా నియమించింది. ఈ ప్రాజెక్ట్ అదానీ నేచురల్ రిసోర్సెస్ అదేవిధంగా అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో భాగమైన అదానీ న్యూ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మధ్య ఉమ్మడి ప్రయత్నం. హైడ్రోజన్-శక్తితో నడిచే ట్రక్కుల కోసం ఈ చొరవ అదానీ గ్రూప్ డీకార్బనైజేషన్, బాధ్యతాయుతమైన మైనింగ్ పట్ల నిబద్ధతకు ఒక ముఖ్యమైన అడుగు అని అదానీ ఎంటర్‌ప్రైజెస్ సీఈఓ డాక్టర్ వినయ్ ప్రకాశ్ అన్నారు. స్థిరమైన మైనింగ్ పద్ధతుల్లో కొత్త ప్రమాణాలకు మార్గదర్శకత్వం వహిస్తూనే అందరికీ సరసమైన, నమ్మదగిన విద్యుత్‌ను నిర్ధారించడం తమ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.

# అందాల పోటీలపై అక్కసు ఎందుకో

-రాష్ట్రప్రతిష్టను దెబ్బతీస్తున్న కవిత
-భువనగిరి ఎంపి చామలవిమర్శలు

**హైదరాబాద్ మే 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్ర ప్రతిష్టను ఎమ్మెల్సీ కవిత దెబ్బ తీయాలని చూస్తున్నారని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలపై బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం ఒక ఫెలిసేటేటర్ మాత్రమేనని ఆయన అన్నారు. రాష్ట్రం చాలా సేఫెస్ట్ ప్లేస్ అని, తెలంగాణలో పెట్టు-బడులు పె-÷-టటొ-చ్చని, తెలంగాణలో ఇంత పెద్ద ఈవెంట్ చేయాలన్న ఉద్దేశ్యంతోనే నాలుగు నెలల క్రితం తెలంగాణను ఈ ఈవెంట్ కోసం ఎంపిక చేశారని



ఆయన తెలిపారు. తెలంగాణ మీద నమ్మకంతో ఇక్కడ ఈవెంట్ పెట్టు-కున్నారన్నారు. ఈ రోజు మిస్ వరల్డ్ లిమిటె-డ్ అనే కంపెనీ ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆ కంపెనీ ఏదైనా నిర్ణయం తీసుకొని ఈ ఈవెంట్‌ను పోస్ట్ ఫోన్ చేయాలనుకుంటే తెలంగాణ ప్రభుత్వం వారికి సహకరిస్తుందని, వాళ్లు పోటీలు నిర్వహించాలని అనుకున్నప్పుడు మనం వాటిని పోస్ట్ పోన్ చేయలేమని ఆయన స్పష్టం చేశారు. 105 దేశాల నుంచి మిస్ వరల్డ్, మిస్ కంట్రీ-స్ వచ్చి ఇక్కడ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొంటు-న్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే వాళ్లతో పాటు-వాళ్ల కుటు-ంబ సభ్యులు మొత్తం కలిపి ఒక మూడు నుంచి నాలుగు వందల మంది డెలిగేట్స్ తెలంగాణలో ఉన్నారని ఆయన చెప్పారు. వీళ్లతో పాటు ఈవెంట్ నడిపించే స్పాన్సర్షిప్ చాలా మంది ఇక్కడే ఉన్నారని, వాళ్లు తీసుకోవాల్సిన నిర్ణయమని ఆయన చెప్పుకొచ్చారు. రాజకీయం చేయాలన్న దురుద్దేశం నుంచి దూరంగా ఉండి వాస్తవాలు మాట్లాడాలని ఎంపి చామల ఎమ్మెల్సీ కవితకు ఆయన సూచించారు.

# భారత్ దాడితో పాక్‌లో వణుకు

-సైనికదాడి ఆపితే మేమూ దిగివస్తాం
-పాక్ విదేవాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడి


**ఇస్లామాబాద్, మే 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** భారత్ తమపై దాడి చేస్తే ఎదురుదాడికి దిగుతామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన పాక్ ఇప్పుడు మాట మార్చేసింది. పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఇషాక్ దర్ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడులు ఆపితే తాము ఆపుతామని ఇషాక్ దర్ స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రక్తతల నేపథ్యంలో తాము తగ్గింపునకు సిద్ధంగా ఉన్నామని, అయిత భారత్ దాడులు ఆపితే తాము తగ్గుతామని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని అమెరికాకు స్పష్టం



చేశామని వివరించారు. ఇరుదేశాల మధ్య దాడుల వల్ల పాక్ ఆర్థిక పరిస్థితి కుదేలవ్వడం, ప్రజల పరిస్థితులు అధ్వానంగా మారే ప్రమాదం ఉండడంతో.. ఈ యుద్ధ వాతావరణాన్ని రూపుమాపడం కోసం న్యూఢిల్లీతో చర్చలు జరపడానికి ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని పాక్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితులు చేయి దాటకముందే దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇరుదేశాలకు సూచించారు. ఈ నేపథ్యంలో పాక్ విదేశాంగశాఖ మంత్రి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. గురువారం రాత్రి నుంచి పాక్ భారత సరిహద్దు ప్రాంతాల్లో దుస్సాహసానికి ఒడిగడుతూనే ఉంది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాల పైకి వరసగా డ్రోన్లు ప్రయోగించింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయాన్ని, అవంతీపొరా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని డ్రోన్లను ప్రయోగిస్తూ.. విఫలయత్నం చేస్తుండగా, దాయాది చర్యలను భారత సైన్యం తిప్పి కొడుతోంది. శనివారం మరోసారి జమ్మూ, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, బాడ్‌మేడ్, భుజ్ తదితర ప్రాంతాలపై వీటిని మళ్లీ పంపేందుకు ప్రయత్నించగా భారత సైనికులు వాటిని కూల్చివేశారు.

# మేమెవరి జోలికి వెళ్లం మా జోలికి వస్తే మాత్రం వదిలి పెట్టం


-బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పోస్ట్



**ముంబై, మే 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పహల్గాం ఘటనకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పెట్టిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. సైనికులకు సెల్యూట్ చేస్తూ దీనిపై స్పందించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ఇమేజ్‌ను పంచుకున్న రణ్‌వీర్.. ఎవరి పనులు వాళ్లు చేసుకునే వారిని మేం ఇబ్బందిపెట్టం. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇబ్బందిపెట్టాలని మా జోలికి వస్తే మాత్రం వదిలిపెట్టం. మన సాయుధ దళాల ధైర్యానికి సెల్యూట్ అని రాసుకొచ్చారు. ఈ ఆపరేషన్‌లో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌పై టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. చిరంజీవి, అల్లు అర్జున్, ఎన్టీఆర్, అక్షయ్ కుమార్, రితీశ్ దేశ్‌ముఖ్, నిమ్రత్ కౌర్‌లు సైనికుల సేవలను కొనియాడారు. మీా వెంటే మేమున్నామని సోషల్ మీడియాలో పోస్ట్‌లు షేర్ చేశారు. ఇక మరోవైపు రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లతో దాడులు చేస్తోంది. భారత ఆర్మీ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు రష్యా అండ

రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ వెల్లడి




**మాస్కో,మే 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఉగ్రవాదంపై పోరాడుతున్న భారత్‌కు తమ మద్దతు ఉంటుందని రష్యా మరోసారి స్పష్టం చేసింది. మునుపటి ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సంప్రదింపుల పక్రియలో ఉన్న మిలిటరీ ఆర్డర్లను వెంటనే అందజేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొంది. భిన్న రూపాల్లో ఉన్న ఉగ్రవాదంపై పోరాడుతున్న మనకు పూర్తి మద్దతు ఇస్తామని రష్యా హామీ ఇచ్చింది. ఇప్పటికే అమల్లో ఉన్న ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పేర్కొన్నారు. రష్యా విజయోత్సవాల్లో ఆయన భారత్ పరతినిధిగా పాల్గొన్నారు. పుతిన్‌నుకలిసి అభినందనలుతెలిపారు. మాస్కో పర్యటన ముగించుకొని భారత్‌కు బయలుదేరిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. మాస్కోలో నిర్వహించిన విక్టరీ డే పరేడ్‌లో భారత్ తరఫున రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పాల్గొన్నారు. అనంతరం రష్యా రక్షణశాఖ సహాయ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. గతంలో రూపొందించుకున్న నిబంధనలు, వరుస సంప్రదింపుల ద్వారా సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. సీమాంతర ఉగ్రవాదంపై చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించడంపై రష్యాకు భారత్ ధన్యవాదాలు తెలిపింది.

# శంషాబాద్ పరిధిలో డ్రోన్ల నిషేధం

సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

**హైదరాబాద్, మే 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కి.మీా. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు.



ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- సీపీ తెలిపారు. డ్రోన్లపై నిషేధం జూన్ 9 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.